# ధర్మసాధని.

ప్రతి శనివారము ప్రకటింపబడును.

ధర్మం చర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాంమధు.

సంపుటము ౯. | బ్రాహ్మసాధనాశ్రమము. | సం॥ చందా రు ౩.
సంచిక ౬. | కాకినాడ:—ఫిబ్రవరి, ౧౫, ౧౯౨౩. | విడిసంచిక అ ౧.

## ఓమ్.

ఓ కరుణామయా! విపద్భంజనుడవని నిన్ను విపత్కాలమందు స్మరించుచున్నాము. దగ్గరకు రమ్ము. ప్రలోభనములు శాంతినాశము చేయుచున్నవి. ఇంకను నీకు దగ్గరగా రానిమ్ము... శ్రద్ధావంతులమై వినయవంతులమై నీ యొద్దకు వచ్చి కూర్చుందుము. సంసారము యొక్క మందవాయువులిక మా యొద్దకు రాలేకుండును గాక! నీవు గురువగుము. నీవు సహాయుడవగుము. శిక్షాదాయకుడవగుము. ఇంకెవరి యొద్దనుపదేశము విన నిచ్ఛలేదు. ఈకర్ణమును నీకొఱకే అట్టియుంచినారము; ఈరసన నీకొఱకే యున్నది. నిజముగా నింతకంటె నేమియు నెఱుగము. ఇప్పుడే దిక్కునకు వెళ్లినను విపత్తే కన్పట్టుచున్నది. పవిత్రములగునని యనుకొనుచు వెళ్లిన దిక్కులనే యపవిత్రములు కాన్పించినవి. ఇంకెవ్వరిని విశ్వసింపలేము. మా మనోదమనము నమ్మదగినది గాదు. ధ్యానములో నిమగ్నులమైతి మనుకొనినప్పుడు గూడ నెట్టి యపవిత్రచింత లుండును! ఈమాయ అసారమైన దెట్టియు నుండకుండును గాక! దేనిని పట్టుకొందుమో అదియే నీ యాదేశముచే సఫలమగును గాక!

(కేశవ చంద్రసేను.)

---

## హృదయ శుష్కత్వము.

—రసస్ఫూర్తి ఉపాసనకు ప్రాణము. హృదయమును కదలింపని ఉపాసన సార్థకము కానేరదు ఈశ్వరుని ఒక్కొక్క కల్యాణగుణమును గూర్చి చింతించినప్పుడు మానసము ఆనందము ననుభవింపవలెను. కాని అనేక సమయముల నట్లు తటస్థింపదు. అట్టి తరుణముల మన కర్తవ్యమేమి? అటువంటి సందర్భములలో ఉపాసన మానివేయవలయునని కొందరు చెప్పవచ్చును. కాని హృదయము శుష్కముగా నున్న యాసమయమందే మన భక్తిశ్రద్ధల నధికముగా జూపవలెను. మన యశ్రద్ధను వెళ్లగొట్టి మనస్సు యథార్థమైన ఖేదమును పొంది, నీవు నాపై అనుగ్రహమును చూపినగాని, నీ పాదారవిందముల విడువనని ఆ దయామయునకు నివేదింపవలెను. అప్పటికిని హృదయము చలింపదేని నేదైన సద్గ్రంథమును గైకొని అందుండి కొన్ని ప్రకరణములను శ్రద్ధతో పఠింపవలెను. సాష్టాంగదండప్రణామాది వినయసూచకములగు బాహ్య కార్యములు గూడ సలుపవచ్చును. అప్పటికి గూడ నెట్టిమార్పును కనుపట్టకపోయినను నిరుత్సాహపడకూడదు. కేవలము విధాయక కృత్యముగా నైనను ఉపాసనను సలుపవలయును. మన అచలభక్తికి మెచ్చి అతడు ప్రసన్నుడు గాక తప్పడు. ఒకవేళ కాకున్నను అతడు మనకు ఉపాస్యుడే.

---

తనభర్తయొక్క చితిలో బడి ప్రాణత్యాగమును చేసికొమ్మని భర్తను గోల్పోయిన సతికి నెవ్వరు బోధించిరి? వైరాగ్యమునందు ఆనందమును అనుభవింపుమని ప్రేమకు ఎవ్వరు చెప్పిరి? (కబీరు.)

పా. స.

---

మత సాంఘిక విషయములలో వ్యక్తుల విషయమై వ్యక్తులకు స్వాతంత్ర్యము కలదని యెంతగా తెలుపబడుచున్నను ప్రస్తుతము సమాజములో ప్రచలితములయి యున్న విధానములకు భిన్నముగ ఒకడు అణుమాత్రమైన నడచినను వాడు బ్రాహ్మడు గాడని, సమాజమునందుండ తగడని చెప్పుచు ఉద్దేశమునకు గాక ఆచారమునకె సర్వ ప్రాముఖ్యత నొసంగి వ్యక్తుల యభిరుచులను, స్వభావవైచిత్ర్యములను, అణచుటలోను దోషము చేయుచున్నారని మాకు కన్పట్టుచున్నది. ఆధ్యాత్మికోపాసన, సర్వజన సౌభ్రాత్రము, ప్రస్తుత విధానములను మీరి తమకు తోచినరీతుల సాధింప యత్నించువారు బ్రాహ్మసమాజమున నుండుట గాని చేర్చుకొనబడుట గాని కష్టముగ నున్నది. రాజకీయవిషయముల చేపట్టి వానిలో ననుసరింపుడని భట్టర్జిగారు చెప్పుచున్న విధానముల విషయమైన స్వాతంత్ర్యమును మతసాంఘికాది సర్వవిషయములందును పూర్ణముగ కనబరచుటకు బ్రాహ్మసమాజికులు అలవరచుకొందురు గాక! ఒక్కొక్కడు పొందగల యభివృద్ధి భిన్నముగ నుండును. ఒక్కొక్కడు అనుసరించు సాధన మార్గము వేరుగ నుండును. అభివృద్ధియందలి తారతమ్యములకు, సాధన మార్గములందలి భేదములకు ఎడమీయని యెడల, బ్రాహ్మసమాజము భిన్నత్వమున నేకత్వము జూపి సర్వమానవులను బ్రహ్మసాధనమున నేకము చేయగల విశ్వజనీన సంస్థ గాక పోవును. తన్మూలమున రామమోహనుడు పెట్టిన దాని మూలోద్దేశమునకె భంగము కలుగును.

మహాత్మా గాంధిగారు నిర్ణయించిన సహాయనిరాకరణోద్యమ ప్రణాళికలో ప్రస్తుతము బ్రాహ్మసమాజికులు ముఖ్యముగ నిర్వర్తించుటకు సమర్థులై యున్న పనులు అస్పృశ్యతా దోష నివారణము, మద్యపాన పిశాచ సంహారణము, స్వదేశవస్తు ప్రోత్సాహము అయి యున్నవని, తమ కిదివరకున్న యనుభవమును బట్టి యన్యులకంటె వారె సర్వవిధముల ఆవిషయములందు కృషి సలుప నర్హులయి యుండియు నుదాసీనత వహించుట యనుచితమని, కావున బ్రాహ్మలు తమ శక్తికొలది వానిలో తమకు తోచిన యేయొకటి, రెండు, లేక మూడు విషయములందో పాటుపడవలసినదని, ప్రోత్సహించుచు భట్టర్జిగారు తమ వ్యాసమును విరమించిరి. వారి ప్రోత్సాహవచనములు వ్యర్థముగ పోవని నమ్ముచున్నాము.

---

జయిలులో ఉత్సవము:—

ఇదివరకు జయిలులో నుంచబడిన జాతీయ సేవకులలో బ్రాహ్మసమాజికుల సమాజ మొకటి యేర్పడినది. గత మాసములో వారు బ్రహ్మోత్సవమును జయిలులోనె జరపిరని, తన్నాయకుడైన జోగీంద్ర కిశోర భట్టాచార్యగారు ఈశ్వరోపాసన గావించిరని, తెలియుచున్నది. అంతకు పూర్వము కలకత్తా జయిలులో సిక్కు మత జాతీయ సేవకులు గురుగోవింద సింగుగారి జయంతి జరపిరట. ఇతర మతస్థులును ఉత్సవమున పాల్గొనిరట. ధర్మమునకు కట్టుపడి యాతీరున నెవరే మార్గము ననుసరించినను తొందరలేదు. వారే పొరపాటులు చేసినను ఈశ్వరుడే సవరించును.

---

హనుమంతరాయ నిధి:—

ఈక్రింది వార్తను సంతోషముతో ప్రచురించుచున్నాము

"శ్రీ ఆంధ్రజాతీయ కళాశాల పరిపాలక వర్గము వారు శ్రీ కోపల్లె హనుమంతరావుగారి జ్ఞాపకార్థము ఒక లక్ష రూపాయల నిధిని సమకూర్చుటకు నిశ్చయించిరి. ఈ మొత్తములో పదివేల రూపాయలకు మించకుండ విద్యార్థుల భజనోపాసనముల నిమిత్తము భారత శిల్ప చాతుర్య చిహ్నముగ నొక చిన్న భజన మంటపమును నిర్మించుటకును, తక్కిన సొమ్ము కళాశాల పోషణార్థము శాశ్వత నిధిగ నుంచుటకును నిర్ణయించబడెను."

---

సి. ఎఫ్. ఆండ్రూసుగారు:—

వీరు కాకినాడకు ౧౭వ తేది యుదయమున వచ్చి పురమందిరమున నొక చిన్న ప్రసంగము గావించిరి. కెనియాలో మన దేశీయులు అస్పృశ్యులవలె చూడబడుచున్నారని, మన దేశములో మనము పంచముల యస్పృశ్యత తొలగింపనిదె స్వరాజ్యము సంపాదించుట కల్లయని, గాంధి మహాత్ముని పేర దాక్షిణ్యము సలిపి వారికి హృదయవేదన కలిగింపవలదని అతిదీనముగ నివేదించిరి.

---

## కాకినాడ బ్రాహ్మసమాజము.

### ఈశ్వరోపాసన.

19—2—1922 సాయంకాలము 5 గం॥కు.

ఆచార్యుడు—వే. రామకృష్ణరావుగారు ఎమ్. ఏ; ఎల్. టి.

పెద్దాడ రామస్వామిగారు తమ తండ్రిగారి శ్రాద్ధము ఈనెల ౯ వ తేదీన జరపిరి. తత్సందర్భమున కావరాజు హనుమంతరావుగారు ఈశ్వరోపాసన సలిపిరి. రామస్వామిగారొక ప్రార్థన గావించిరి. ఉపాసనానంతరము సమావేశమయిన సోదరులకు అల్పాహారము లొసంగబడెను. కాకినాడ బ్రాహ్మసమాజమునకు, సాధనాశ్రమమునకు, ఆంధ్రబ్రాహ్మమండలికి రామస్వామిగారు అయిదు రూప్యములు విరాళముగ నొసంగిరి.

---

# ఏలూరు, అన్న, వస్త్ర, వైద్య, విద్యా, దాన సమాజము.

—:***:—

స్థాపితము 1913 సం॥

సీ॥ అంధత్వము వలన నత్యంత దీనులై,
బాములం బడు గుడ్డి వారలకును
గాలు సేతులు లేమిఁ గటకటం బడు,
నంగ వైకల్యలో కుంటి వారలకును
దారిద్ర్యము వలనఁ దపియించుచుండెడు,
ధనహీనులౌ బీద జనములకును
విద్య నపేక్షించి విత్తంబు లేకయే,
విలపించుచుండెడు పేదలకును

గీ॥ నన్న వస్త్ర విద్యా వైద్య మనెడు దాన,
ములను జేయుచు పుణ్యముల్ బొందుడయ్య
ధన్యమతులార పండితోత్తంసులార!
పరిచరితులార యో సత్స్వభావులార!॥

ఇందు ప్రతిదినము, అశక్తులకు అన్నదానము, అప్పుడప్పుడు వస్త్ర దానము, జరపబడును. వైద్య విద్యాదానములన్నియు నెరవేరుటకు శాశ్వత ప్రయత్నములు జరుగుచున్నవి. కావున పరోపకార ధురీణులందరు శాశ్వత ధర్మకర్తలుగను, సభ్యులుగను, చేరియు, శక్తికొలది తోచినరీతిని ధనసహాయము చేసియు బీదజనులను పోషించ ప్రార్థన. నెలచందాలుకూడ యివ్వవచ్చును.

అన్నదానము.

1. రు 5 లు యిచ్చిన 1 రోజు, వారి పేరున, షుమారు 50 అశక్తులకు అన్నదానము చేయబడును. ఒక్కసారి రు 60 యిచ్చిన సంవత్సరమున ఒకరోజు వారి పేరున షుమారు 50 అశక్తులకు వడ్డీని బట్టి అన్నదానము జరుపబడును.

వస్త్రదానము.

2. ప్రతివారును, యీసమాజమునకువచ్చి, వారి పేరులను బీదలకు వస్త్రదానము చేయించవచ్చును. లేనియెడల సమాజమువారికి మీయిష్టమువచ్చినంత సొమ్మియిచ్చిమీయిష్టప్రకారం వస్త్రదానము కొనిపించి చేయించవచ్చును. లేదా ఒక్కటేసారి రు 20 లు యిచ్చిన సంవత్సరమునకు 1 సారి వారిపేరున వడ్డీనిబట్టి శాశ్వతముగ వస్త్రదానము జరుపబడును.

వైద్య విద్యాదానము.

3. వైద్య, విద్యాదానములు ప్రస్తుతం జరుగుట లేదు. ఎవరయినను, యీ కాలమునకు ధర్మముయిచ్చిన పుచ్చుకొని జమచేసి నిల్వవుంచి వడ్డీతో పెంచబడును. ఒక్క సారిగా రు 60 వైద్యదానమునకున్ను, రు 30 విద్యాదానమునకున్ను యిచ్చినయెడల ప్రతిసంవత్సరం యివ్వనవసరం లేదు. వడ్డీని బట్టి ధర్మములు జరుగబడును.

రాత్రివసతి కరము.

4. ఒక్కటేసారి రు 30 గాని లేక రోజుకు 2-8-0 గాని యిచ్చునట్టివారి పేర ఒక రోజున సందేశపత్రము పెట్టబడును.

5 రు 500 అయిదువందలు ఒక్కసారి గాని, దఫాలవారిగగాని (యిదవరకు యిచ్చినది చేర్చుకొని) మూలధనము క్రింద యిచ్చిన, వడ్డీనిబట్టి వారు కోరిన తేదీలను, వారిపేరులను శాశ్వతముగ వారి యిష్టము వచ్చిన ధర్మములు జరగబడును. యిట్లు యిచ్చినవారిని శాశ్వత ధర్మకర్తలుగ నెంచబడును. వారు యిచ్చు ఛాయాపటము యుంచబడును. రు 250 శాశ్వతపోషకులు.

6. ప్రతివారున్ను యీ సమాజమునకు వచ్చి చూడగలరు. యింకు వివరములు విచారించగలరు.

వ॥ కొత్తమాసు శ్రీరాములు, శీతారామయ్యగార్లు రు 600 లు యిచ్చుటకు వాగ్దానము చేయుట ప్రశంసనీయము.

ట్రస్టీలు.

(1) మోతే గంగరాజు జమీందారు, (2) బొమ్మా రత్నం, (3) కీర్తిశేషులయిన చినకుర్తి వెంకటరామారావు స్థానే తండ్రి చినకుర్తి మల్లిఖార్జునుడు, (4) గుడిమెట్ల శ్రీరాములు, (బట్టలకొట్టు.)

కొత్తమాసు శ్రీరాములు,
ప్రెశిడెంటు.

## ధర్మసాధని.

ప్రకటన పద్ధతి.

| | 1 సం॥ | ½ సం॥ | ¼ సం॥ |
|---|---|---|---|
| 1 కాలము. | రు. 60 | రు. 40 | రు. 24 |
| ½ ,, | ,, 40 | ,, 24 | ,, 16 |
| ¼ ,, | ,, 24 | ,, 16 | ,, 12 |

ప్రకటన ద్రవ్యము ముందుగానె చెల్లింపవలెను.

## అద్భుత భవిష్యత్ ఫలదర్శిని అను

ఆశ్చర్యకరమైన పుస్తకము:—ఇట్టిది యుండెన్నడును ప్రకటన చేయబడలేదు. ఈపుస్తకము ప్రతి మనుజునకును ప్రతిదినమును మిక్కిలి యుపయోగకరము. తరతరములనుండి వచ్చుచున్న జ్యోతిష్కుల యొక్కయు, యోగీశ్వరుల యొక్కయు అనుభవజ్ఞానముతో నిండియున్నది ఈపుస్తకము చూచుకొనుటకు జాతకము గాని పుట్టిన తేది నక్షత్రము మొదలగునవి ఏమియు అవసరము లేదు. ఈపుస్తకము ప్రతివారికిని తెలిసేలాగున సులభమైన తెలుగులో వ్రాయబడినది. ఇది మిక్కిలి గొప్ప సర్టిఫికేటులను పొందినది. దీని వెల రు 1—0—0. మైసూరు దేశములో చేరిన తుమకూరు జిల్లా డిస్ట్రిక్టు మేజస్ట్రేటుగారగు ఏ. ఎస్. నీక్లీగారు యిట్లు వ్రాయుచున్నారు. „ముందుగతి ఏమగునో తెలుసుకొనగోరువారందరికి యీభవిష్యత్ ఫలదర్శిని చాలా యుపయోగకరము" పుస్తకములు గోరువారు యీదిగువ చిరునామాకు వ్రాయవలయును—తాతాజ్యోతిష విద్యాలయము. చోడవరం, విశాఖపట్నం జిల్లా.




## P. SUBBAROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

## పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళు సన్నిధి, తంజాపురము.

20. సంజీవిమాత్రలు:—ఈ మాత్రలవల్ల తలనొప్పి, తలబరువు, పడిశము, దగ్గు, జ్వరం, మైకం, వాంతి, విషజ్వరం, మాందము, ఈడ్పు, కడుపునొప్పి, ఇంకను అనేక విధములయిన వ్యాధులు తొలగిపోవును. చేతిబిడ్డలకున్ను వుపయోగపరచవచ్చును. వెల సీసా 1-టి అణాలు 10, ఒకటి మొదలు 6సీసాలవరకు వి. పి. శెలవు అణాలు 8 ప్రత్యేకము.

21. గోరోజనమాత్రలు:—ఈ మాత్రలు దగ్గు, పడిశం, జ్వరం, కడుపుఉబ్బసం, బలహీనము, మంటలు, మైకము, జన్నిదోషము, మూలుగు, మాంద్యము, కూతగణము, కరపాణి, బాలమాంద్యము, మొదలగు యింకా అనేక విధములయిన వ్యాధులను పోగొట్టును. సీసా 1-టి అణాలు 10. 1 మొదలు 6 సీసాలవరకు వి. పి శెలవు అణాలు 8 ప్రత్యేకము.

బొల్లికి మందు.

పైన పూయవలసినది. ఒక వారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని తత్వములకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2—0—0. 1 మొదలు 3 సీసాలవరకు వి. పి. చార్జి 8 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధముల యొక్క కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.